# ఆదిలాబాద్ వార్త



మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

బుధవారం 26, నవంబర్ 2025


## ప్రభుత్వ ఆసుపత్రిలో..
# వసతుల కరువు

* ✶ టాయిలెట్లకు తప్పని తిప్పలు
* ✶ ఏళ్లు గడుస్తున్న పట్టించుకోని అధికారులు



బెజ్జూర్, నవంబర్ 25, ప్రభాతవార్త

బెజ్జూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గత కొన్ని సంవత్సరాలుగా వసతుల కరువు దర్శనమిస్తోంది. ఆసుపత్రిలోకి వైద్యానికి వచ్చిన రోగులు వసతుల లేమితో ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ రోగులకు సరిపడా టాయిలెట్ రూములు కూడా లేవని ఇక్కడికి వచ్చిన రోగులు వాపోతున్నారు. తాము అత్యవసర పరిస్థితుల్లో బయటికి వెళ్లాల్సి వస్తోందని చెబుతున్నారు. ఇక్కడికి ప్రసవానికి వచ్చిన వారికి సైతం ఇబ్బందులు తప్పడం లేదని అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ రెండు టాయిలెట్లు మాత్రమే ఉన్నాయని, చేతులు కడగడానికి ఏర్పాటు చేసిన వాటికి నీళ్లు కూడా రావడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పీహెచ్‌సీ గోడలకు, స్లాప్ పైన కూడా పిచ్చి మొక్కలు మొలుస్తున్నాయి. అలాగే లోపల సైతం ఆస్పత్రి పైపెచ్చులు ఊడి పడుతున్నాయి. ఇక్కడ సిహెచ్సి మంజూరు అయి సంవత్సరాలు గడుస్తున్నా ఆసుపత్రి భవనం ఇప్పటి వరకు కూడా నిర్మాణం కాలేదు. ఉన్న ఒక్క పీహెచ్సీ లోనే సిహెచ్ సిబ్బంది, పీహెచ్సీ సిబ్బంది పనిచేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమస్యలు తీర్చి, సౌకర్యాలు కల్పించాలని ఇక్కడికి వచ్చే రోగులు కోరుతున్నారు.





## మమ్మల్ని భయపెడుతున్నాడు..
# అందుకే రోడ్డెక్కాం

✦ నిరసనలో పాల్గొన్న విద్యార్థులు

బోథ్, నవంబర్ 25, ప్రభాతవార్త:

ఇచ్చోడ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా ఫూలే బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలో మంగళవారం తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ప్రిన్సిపాల్ వేధింపులు భరించలేక వసతి గృహం విడిచి విద్యార్థులు రోడ్డునెక్కారు. ప్రధాన రహదారిపై పరుగులు తీసిన వారు అంబేద్కర్ కూడలికి చేరుకుని రోడ్డుపై పడుకుని నిరసన వ్యక్తం చేశారు. విద్యార్థులు ప్రిన్సిపాల్ ఆర్. నారాయణ "చంపేస్తానని బెదిరిస్తున్నాడు.. మమ్మల్ని మానసికంగా వేధిస్తున్నాడు" అని ఆరోపించారు. పరిస్థితి విషమించడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని నిరసన తెలుపుతున్న విద్యార్థులను స్టేషన్‌కు తరలించి కౌన్సిలింగ్ నిర్వహించారు. పాఠశాల నిర్వహణ, విద్యాశాఖ అధికారులు వివరాలను సేకరిస్తున్నారు.



# ఘనంగా శ్రీకృష్ణాశ్రమం వార్షికోత్సవం

లక్ష్మణచాంద, నవంబర్ 25, ప్రభాతవార్త:

లక్ష్మణచాంద మండలంలోని పార్‌పెల్లి గ్రామంలో శ్రీ కృష్ణాశ్రమం 30వ వార్షికోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మూడు రోజులపాటు జరిగిన ఈ వేడుకలలో మంగళవారం రుక్మిణి-శ్రీకృష్ణ కళ్యాణ మహోత్సవం విశేష ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమానికి మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో అల్లోల సురేందర్ రెడ్డి, డిసిసిబి చైర్మన్ రఘునందన్ రెడ్డి, మాజీ ఎంపీపీ నరేష్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కేశం రమేష్, గోవర్ధన్, మాజీ సర్పంచ్ మేకల రాజేందర్ యాదవ్, గంగారాం, ప్రతాప్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ శ్రీకాంత్ యాదవ్, వినయ్ తదితరులు ఉన్నారు.



# మహిళల అభివృద్ధి.. సమాజ అభివృద్ధి

✪ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

లక్షెట్టిపేట, నవంబర్ 25, ప్రభాతవార్త

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే సమాజం అభివృద్ధి చెందుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వడ్డీ లేని రుణాల పంపిణీ పథకంలో భాగంగా మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్, మండలాల తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో కలిసి లబ్ధిదారులకు వడ్డీ లేని రుణాల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల అభివృద్ధి లక్ష్యంగా అనేక పథకాలను అమలు చేస్తుందని, ఇందులో భాగంగా మహిళల ఆర్థిక అభివృద్ధికి వడ్డీ లేని రుణాలను అందిస్తుందని తెలిపారు. మహిళలకు అధిక ప్రాధాన్యతనిస్తూ ఉచిత బస్సు మిగతా 2లో..




# దాబా(డీ) గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే

* ■ గ్రామ అభివృద్ధి నా బాధ్యత
* ■ బీటీ రోడ్డు నిర్మాణానికి రూ. 2.50 కోట్లు మంజూరు

బజార్‌హత్నూర్, నవంబర్ 25, ప్రభాతవార్త:

మండలంలోని దూరప్రాంత గ్రామంగా గుర్తింపు పొందిన దాబా(డీ) గ్రామాన్ని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సందర్శించారు. గ్రామంలోని హనుమాన్ ఆలయాన్ని దర్శించుకుని స్థానికులతో మాట్లాడారు. గ్రామస్తులు ఎదుర్కొంటున్న ఇండ్ల సమస్య, డ్రైనేజి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ గ్రామానికి ప్రధాన సమస్య రోడ్డు పరిస్థితి అని పేర్కొన్నారు. గ్రామస్తులు సంప్రదించిన వెంటనే తాత్కాలిక రోడ్డు కోసం 10 లక్షలు మంజూరు చేసి పనులు పూర్తి చేయించినట్లు తెలిపారు. గ్రామంలో మిగతా 2లో..



## దాబా(డీ) గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే

(మొదటిపేజీ తరువాయి)

సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు చేస్తానని తెలిపారు. బీటీ రోడ్డు నిర్మాణానికి ..2 కోట్లు 50 లక్షలు మంజూరై పనులు ప్రారంభం కానున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్యాంసుందర్, బిఆర్ఎస్ మండల కన్వీనర్ కానిందే రాజారాం, సీనియర్ నాయకులు చిలుకూరి భూమన్న, యువజన సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్, జ్ఞానేశ్వర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళల అభివృద్ధి.. సమాజ అభివృద్ధి

(మొదటిపేజీ తరువాయి)

ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళను కుటుంబ పెద్దగా గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా కోళ్ళ పెంపకం, డైరీ ఫార్మ్, క్యాంటీన్ ఇతర వ్యాపార రంగాలలో మహిళలను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో స్వయం సహాయక సంఘాలను భాగస్వామ్యం చేయడం జరిగిందని, మందమర్రి మండలంలో పెట్రోల్ బంక్ ఏర్పాటుతో పాటు మిగతా ప్రాంతాలలో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, దండేపల్లి మండలంలో మహిళల నిర్వహణలో సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని, మంచిర్యాల నియోజకవర్గ పరిధిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఐకెపి ఆధ్వర్యంలో మహిళలకు కేటాయించడం జరిగిందని తెలిపారు. అనంతరం మంచిర్యాల నియోజకవర్గంలోని 1 వేయి 618 స్వయం సహాయక సంఘాలకు 1 కోటి 43 లక్షల 61 వేల రూపాయల వడ్డీ లేని రుణాల పంపిణీ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, మహిళా సమాఖ్య ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, మహిళలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బీసీల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిరక్ష్యానికి నిరసన సెగ

### దిష్టిబొమ్మ దహనం చేసిన మందమర్రి బీసీ సంక్షేమ సంఘం

**మందమర్రి, నవంబర్ 25, ప్రభాతవార్త**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు సకినాల శంకర్ సారథ్యంలో, అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మ దహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బీసీ రిజర్వేషన్లపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిరక్ష్యాన్లికి నిరసనగా మంగళవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. మందమర్రి పట్టణ అధ్యక్షులు సకినాల శంకర్, మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి నేరెళ్ల వెంకటేష్‌లు మాట్లాడుతూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం పిలుపుమేరకు ఈరోజు కేంద్ర రాష్ట్ర దిష్టిబొమ్మ దహన కార్యక్రమం నిర్వహించామని, నాటి నుండి నేటి వరకు బీసీలకు అన్యాయం జరుగుతూనే ఉందని, రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు నిలబెట్టుకోలేకపోతుందని, కేంద్ర ప్రభుత్వం కుంటి సాకులు చెబుతూ బీసీలకు అన్యాయం చేస్తున్నాయని దుయ్యబట్టారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే బీసీలకు 42 రిజర్వేషన్ కల్పించాలని, బీసీలకు వ్యతిరేకంగా ఇచ్చిన జీవో 46ను వెంటనే రద్దు చేయాలని, జరగబోయే స్థానిక ఎన్నికలలో బీసీలకు తగిన స్థానాలు కల్పించాలని, లేనిపక్షంలో బీసీల పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు సకినాలశంకర్, మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి నేరెళ్ల వెంకటేష్, రజక సంఘం పట్టణ అధ్యక్షుడు గంగరాజుల రామచందర్, ముఖ్య సలహాదారుడు రామసాని శేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్ పేరు వేణుగోపాలరావు, ఎగ్జిక్యూటివ్ వర్కింగ్ ప్రెసిడెంట్ గట్ల సారంగపాణి, వైస్ ప్రెసిడెంట్ దేవులపల్లి ప్రభాకర్, పారుపల్లి శివరామకృష్ణ, సాగర్, ఏదులాపురం రాజు, మడ్డి వేణుగోపాల్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు జమాల్పురి నర్సోజి, మునిశెట్టి సత్యనారాయణ, మాడగొని శంకర్, పోలు కుమారస్వామి, చింతల రమేష్, మహేందర్, ఎండి హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి మహిళకు చీర అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**ఆసిఫాబాద్, నవంబర్ 25, ప్రభాత వార్త :**

ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని వడ్డేపల్లి గార్డెన్ లో గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి దత్తరావు అధ్యక్షతన నిర్వహించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి మహిళకు చీర అందించే లక్ష్యంతో 1.11 లక్షల చీరలు పంపిణీకి సిద్ధమైనట్లు తెలిపారు. రెండు రోజుల్లో చీరల పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. మహిళా శక్తి ఎంతో గొప్పదని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల సభ్యుల ఆర్థిక ఎదుగుదల కోసం పెట్రోల్ బంకు, ఆర్టీసీ బస్సు, క్యాంటీన్లు, సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటు, వడ్డీ లేని రుణాలు లాంటి పథకాలను అమలు చేస్తుందన్నారు. రానున్న రోజుల్లో నిర్ణయాధికారం ఉండే మహిళలను సిద్ధం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. మూడు విడతల్లో ఆరు కోట్ల రూపాయలు వడ్డీ లేని బ్యాంకు రుణాలు మంజూరు చేయగా, మూడో విడతలో రూ. 2.70 కోట్లు అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లా సమైక్య భవనం కూడా నిర్మాణ దశలో ఉందని త్వరలోనే పూర్తయి అందుబాటులోకి వస్తుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల సభ్యులు రుణాల తిరిగి చెల్లింపులు ఆదర్శంగా నిలుస్తున్నారని జిల్లాలో 98 శాతం తిరిగి చెల్లింపు జరగడమే దీనికి నిదర్శనం అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ చీరలు వృధా చేయకుండా ఉపయోగించుకోవాలన్నారు. స్వయం సహాయక సంఘాలలో 16 నుండి 18 సంవత్సరాల కిశోర బాలికలను కూడా చేర్చుకోవడానికి తీసుకున్న నిర్ణయం హర్షించదగ్గదన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో చైర్మన్ అలీబిన్ అహ్మద్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ప్రమీల, గౌరవాధ్యక్షురాలు శ్రీదేవి, డిపిఎం యాదగిరి, లబ్ధిదారులు, మహిళా సంఘాల సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.



చీరలు పంపిణీ చేస్తున్న జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఎమ్మెల్యే హరిష్ బాబు



వడ్డీ లేని రుణాల చెక్కును అందజేస్తున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ

**నెరడిగొండ, నవంబర్ 25, ప్రభాతవార్త:**

రాజురా గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ, ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పాల్గొని 54 మంది అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు, మండల మహిళా సంఘాలకు రూ. 3,03,00,000 విలువైన వడ్డీ లేని రుణాల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ అర్హులందరికీ ఇండ్లు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పుట్టిన ఊరి అభివృద్ధి పట్ల బాధ్యతగా పని చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కంటి పరీక్ష నిర్వహిస్తున్న డాక్టర్ జగన్మోహన్

## సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలోమెడికల్ క్యాంప్

**సిర్పూర్ (టి), నవంబర్ 25, ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల బాలికలు మంగళవారం రోజున డాక్టర్ నవత ఆధ్వర్యంలో కంటి వైద్యులు డాక్టర్ జగన్మోహన్ విద్యార్థులకు కంటి పరీక్ష నిర్వహించారు. విద్యార్థులకు కంటి పరీక్ష నిర్వహించి కంటి కలత ఉన్న విద్యార్థులకు మందులు ఇవ్వడం జరిగిందిథ. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ధోని లావణ్య హెల్త్ సూపర్వైజర్ నరసయ్య ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొత్త లేబర్ కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలి

### - ఐఎన్‌టీయుసి మందమర్రి పట్టణ అధ్యకుడు రంజిత్ గౌడ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

**మందమర్రి, నవంబర్ 25, ప్రభాతవార్త**

ఐఎన్‌టియుసి సెక్రెటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి. జనక్ ప్రసాద్, ఐఎన్‌టీయుసి చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రాంశెట్టి నరేందర్ ఆదేశానుసారం కేంద్ర ప్రభుత్వము అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా మంగళవారం ఐన్‌టీయుసి మందమర్రి పట్టణ అధ్యక్షులు వడ్లకొండ రంజిత్ గౌడ్ ఆధ్వర్యంలో మందమర్రి యపాల్‌లో కాంట్రాక్టు కార్మికులు తమ నిరసనను వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ మందమర్రి పట్టణ అధ్యక్షులు వడ్లకొండ రంజిత్ గౌడ్ మాట్లాడుతూ కార్మికులకు ఎంతో రక్షణగా, ధీమాగా ఉన్న 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా కుదించి కార్మికుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం ఆటలాడుతుందని ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానం, గ్రాట్యుటీ హక్కు, బోనస్ హక్కు ఉద్యోగ భద్రత హక్కు, పీఎఫ్, ఈ.ఎస్.ఐ. తదితర హక్కులను హరించేలా ప్రస్తుత చట్టాలను రూపొందించారని, ఈ చట్టాల వలన కార్మికుల శ్రమ దోపిడీ జరగటమే కాక, కార్మిక సంఘాలు కూడా నిర్వీర్యమైపోయే ప్రమాదం ఉందని, అప్పుడు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో పరిశ్రమలను జాతీయం చేసి కోట్లాది ప్రభుత్వ ఉద్యోగాలను సృష్టిస్తే, ప్రస్తుత మోడీ ప్రభుత్వం దేశ సంపదను ఆధాని అంబానీలకు కట్టబెట్టడానికి చేస్తున్న ప్రయత్నంలోనే భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నదని, కాంట్రాక్టు కార్మికులకు అందులో ముఖ్యమైనవి 4 ప్రధాన సామాజిక భద్రతకు ముప్పు: పి.ఎఫ్., ఈ.ఎస్.ఐ., గ్రాట్యుటీ ప్రయోజనాలు తగ్గించడం., హక్కులపై పరిమితులు: ట్రేడ్ యూనియన్ హక్కులు, సమ్మెలపై ఆంక్షలు.పని గంటల 12 గంటలకు పెంపు,ఉద్యోగ భద్రత లేమి,సరైన ప్రక్రియ లేకుండా తొలగింపురాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి జనక్ ప్రసాద్ సూచన మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేశ ప్రధాని మోడీని కలసి వెంటనే ఈ 4 కార్మిక కోడ్‌లను రద్దు చేయకపోతే ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి సంజీవరెడ్డి మార్గదర్శకత్వంలో ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ బి జనక్ ప్రసాద్ నాయకత్వం లో దేశ వ్యాప్త ఉద్యమానికి ఐఎన్టీయూసీ సిద్ధంగా ఉన్నదని హెచ్చరించారు. కార్మిక లోకమంతా ఐక్యమత్యంతో కలిసికట్టుగా ఉండి మోడీ ప్రభుత్వ విధానాల ను వ్యతిరేకించాలని పట్టణ అధ్యక్షులు రంజిత్ గౌడ్ కోరారు. మంగళవారం నిర్వహించిన్న నిరసన కార్యక్రమంలో ఐఎన్టీయూసీ పట్టణ అధ్యక్షులు వడ్లకొండ రంజిత్ గౌడ్, సభ్యులు తిప్పని శ్రీనివాస్, సట్ల మహేందర్ కోడిపుంజుల రాకేష్, గోలేటి రాజు, కలీల్, ఇతర కాంటాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.





లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ దృశ్యం

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

**వేమనపల్లి, నవంబర్ 25, ప్రభాతవార్త**

సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు మాజీ జడ్పీటీసీ ఆర్. సంతోష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ సాబీర్ అలీ తో కలిసి అందజేశారు. వివిధ గ్రామాలకు చెందిన 7 మందికి గాను మంజూరైన 3 లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముల్కల్ల సత్యనారాయణ, ఆకుల లింగాగౌడ్, కుర్రు వెంకటేశం, ఒడిల రాజన్న, జాహిద్ అలీ, అదే శంకర్, నైతం శంకర్, గాలి మధు, తోకల రామచందర్, కుబిడే కిష్టయ్య, మొర్ల రమేష్, ఇగురం జగన్, పున్నం, పూర్ణచందర్ రెడ్డి, తిరుపతిరెడ్డి, రమేష్ గౌడ్, వినోద్ రెడ్డి, దందేర మహేష్, కుబిడే నానేష్, కామెర గణేష్, కొంపురీ రమేష్, విష్ణు, లబ్ధిదారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్లు పంపిణీ

### - బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి

**మంచిర్యాల, నవంబర్ 25, ప్రభాతవార్త**



ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్ విద్యా అందించాలనే లక్ష్యంతో మంగళవారం మంచిర్యాల పట్టణం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, గర్మిళ్ళ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డిజిటల్ ల్యాబ్ కోసం సేవ భారతి ఆధ్వర్యంలో చబ్ ఇన్సూరెన్సు కంపెనీ సహకారంతో ప్రతి పాఠశాలకు 10 ల్యాప్‌టాప్‌లు, 43 ఇంచ్ ఎల్ఈడి స్క్రీన్, ఇంటర్నెట్ కనెక్షన్ అందించి విద్యార్థులకు కంప్యూటర్ బోధనకు ఇనస్ట్రక్టర్‌ను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు కంప్యూటర్ విద్య అందించాలనే సంకల్పంతో ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా డిజిటల్ ల్యాబ్స్ ఏర్పాటు చేస్తున్నామని సేవా భారతి సభ్యులు రఘునాథ్ వెరబెల్లి తెలిపారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు కంప్యూటర్ నైపుణ్యాన్ని అందించేందుకు సేవ భారతి కృషి చేస్తోందని చెప్పారు. జిల్లాలోని మొత్తం 12 పాఠశాలలో సేవ భారతి ఆధ్వర్యంలో డిజిటల్ ల్యాబ్ ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్ విద్య అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీరిశెట్టి రాజ్ కుమార్, కమలాకర్ రావు, జోగుల శ్రీదేవి, జయరామ రావు, బెల్లకొండ మురళి, రాకేష్ రెన్వ, దుర్గా ప్రసాద్, మందల స్వాతి, అవిడపు రాజబాబు, తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల ఎమ్మెల్యేను పరామర్శించిన టిపిసిసి అధ్యక్షుడు

**మంచిర్యాల, నవంబర్ 25, ప్రభాతవార్త**

మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావును పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సోమవారం పరామర్శించారు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావును హైదరాబాదులోని తన నివాసంలో కలిసి పరామర్శించి మీరు త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆయన కోరారని, ఎమ్మెల్యే యోగ క్షేమాలు అడిగి తెలుసుకుని ఎమ్మెల్యేని సన్మానించారని మంచిర్యాల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పత్రిక విలేకరులకు తెలియజేశారు.



మంచిర్యాల ఎమ్మెల్యేను పరామర్శిస్తున్న టిపిసిసి అధ్యక్షుడు

# 42 శాతం బీసి రిజర్వేషన్లకు చట్టబద్రత కల్పించాలి


### ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న పద్మశాలి సంఘం

**మంచిర్యాల, నవంబర్ 25, ప్రభాతవార్త**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఎన్నికల్లో వాగ్దానం చేసి కామరెడ్డిలో బీసీ డిక్లరేషన్ ప్రకటించి ఎన్నికల్లో బీసీల ఓట్లతో అధికారాన్ని చేపట్టిన కాంగ్రెస్ పార్టీ వందలసార్లు చట్టబద్ధంగా 42 శాతం బీసీ రిజర్వేషన్లను కల్పిస్తామని 42 శాతం రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరిపిస్తామని, ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ మంత్రివర్గంలో రెండుసార్లు తీర్మానం కూడా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను రాజకీయంగా అణిచివేసేందుకు ప్రభుత్వం జీవో 46ను తీసుకువచ్చిందని మంచిర్యాల జిల్లా కేంద్రంలో మంగళవారం జరిగిన మంచిర్యాల జిల్లా శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్ర స్థాయిలో వ్యతిరేకించి ఖండించారు. బీసీ రిజర్వేషన్లను 22 శాతానికి తగ్గిస్తూ ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 46ను వెంటనే రద్దు చేయాలని సమావేశంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన కేసు హైకోర్టులో విచారణలో ఉండగానే 22 బీసీ రిజర్వేషన్లలో ఎన్నికలకు పోవాల్సిన అవసరం ఎందుకు వచ్చిందో ప్రభుత్వం బీసీ సమాజానికి సమాధానం చెప్పాలని, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు అన్యాయం చేసి అగ్రవర్ణాల వారికే ప్రాముఖ్యం ఇచ్చే కుట్రలో భాగమే ప్రభుత్వం 46 జీవో తీసుకువచ్చిందని, ఈ సమావేశం ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పు పట్టారు. తక్షణమే 46 జీవోను ప్రభుత్వం రద్దు చేసి ఎన్నికల కన్నా ముందు కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానం ప్రకారం 42 బి సి రిజర్వేషన్లకు చట్టబద్రత కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని జిల్లా పద్మశాలి సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల అన్ని బీసీ సంఘాలతో పెద్ద ఎత్తున శాంతియుతంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని బీసీల ఆగ్రహానికి ప్రభుత్వం గురికావాల్సి వస్తుందని సమావేశంలో నాయకులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు, బీసీ సంఘాల నాయకుడు గజెల్లి వెంకటయ్య , నాయకులు జంజిరాల నారాయణ, ఏ. రాజేశం, డి. లక్ష్మీనారాయణ, పి శ్రీనివాస్, అశోక్ వేముల, రాందాస్, సిహెచ్ రామస్వామి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పద్మశాలి సంఘం నాయకులు





స్వయం సహాయక సంఘ సభ్యులకు చెక్ అందజేస్తున్న ఆర్.డీ.ఓ శ్రీనివాస్

## వడ్డీ లేని ఋణాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

### - ఆర్.డి.ఓ శ్రీనివాస్

**జైపూర్, నవంబర్ 25, ప్రభాతవార్త**

ప్రభుత్వం మహిళల సంక్షేమం దృష్ట్యా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వడ్డీలేని రుణ పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మంచిర్యాల ఆర్.డి.ఓ శ్రీనివాస్ రావు అన్నారు. మంగళవారం చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో గల జైపూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద నిర్వహించిన వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంలో ఆయా మండలాల తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో కలిసి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంచిర్యాల రాజస్వ మండల అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి, అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తూ వ్యాపార రంగాలలో రాణించే విధంగా ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గానికి 1971 సంఘాలకు 1,53,73,003 మహిళా సంఘాలకు అందజేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వనజా రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ, మహిళ సంఘం ప్రతినిధి మాలతి, మహిళా సమాఖ్య సభ్యులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ ఎస్ఈగా బి.రాజన్న బాధ్యతల స్వీకరణ

**నస్పూర్, నవంబర్ 25, ప్రభాతవార్త**



టిజి ఎన్‌పిడిసిఎల్ మంచిర్యాల జిల్లా ఎస్ఈగా నియమితులైన బి. రాజన్న బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవనం సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

## ఏజెన్సీ భూమిని కబ్జాదారుల నుంచి కాపాడాలి

### - తహసిల్దార్‌కు వినతిపత్రం ఇచ్చిన తుడుం దెబ్బ నాయకులు

**తాండూర్, నవంబర్ 25, ప్రభాతవార్త :**

మండలంలోని కిష్టంపేట గ్రామ పంచాయతీ పరిధిలో గల సర్వే నెంబర్ 23లో గల ఏజెన్సీ భూమిని భూ కబ్జాదారుల నుంచి కాపాడాలని తుడుం దెబ్బ నాయకులు కోరారు. ఆదివాసి హక్కుల పోరాట సమితి, తుడుందెబ్బ ఆధ్వర్యంలో మంగళవారం తహసిల్దార్ జ్యోత్స్న కు నాయకులు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొందరు గిరిజనేతరులు ఏజెన్సీ భూమినితమ భూమి అని ట్రాక్టర్లతో చదును చేస్తుండగా తాము వెళ్లి అడ్డుకున్నామన్నారు. ఏజెన్సీ భూమి కబ్జా కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ ను కోరారు. కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి, తుడుందెబ్బ మంచిర్యాల జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు మండిగ రవీందర్, మండల ప్రధాన కార్యదర్శి యపాల సమ్మయ్య, మాజీ సర్పంచి గడ్డం మణికుమార్, ఆదివాసీ కొలవార్ సేవా సంఘం మండల అధ్యక్షులు గోలిశెట్టి బాపు, నాయకులు మేడి చిలుకయ్య, టేకం రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



తహసిల్దార్ జ్యోత్స్నకు వినతి పత్రం ఇస్తున్న తుడుం దెబ్బ నాయకులు

## కార్మిక హక్కుల కోసం ఆందోళన

**రామకృష్ణాపూర్, నవంబర్ 25 ప్రభాతవార్త**



పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో జేఏసీ ఆధ్వర్యంలో కార్మిక సంఘాలు భారీగా నిరసన వ్యక్తం చేశాయి. ఉదయం పదిగంటలకు ఐఎన్టీయూసీ, ఏఐటీయూసీ, సీఐటీయూ సంయుక్తంగా గేట్ సమావేశం నిర్వహించి నల్ల బ్యాడ్జీలతో ప్రభుత్వ ప్రతిపాదిత కార్మిక చట్టాల మార్పులను వ్యతిరేకించారు. వివరాల్లోకి వెళ్తే.. పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యుటీ వంటి కీలక ప్రయోజనాలను తగ్గించడం కార్మిక వర్గానికి తీవ్రమైన నష్టమని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. పని గంటలను 12కు పెంచే ప్రతిపాదన ఆరోగ్యం, భద్రతకు ముప్పు అని పేర్కొన్నారు. సమ్మెలపై నియంత్రణలు, సంఘ హక్కులపై ఆంక్షలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ సెంటర్ కమిటీ సభ్యుడు మేకల రాజయ్య, ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి నాగేంద్ర బట్, సీఐటీయూ నేతలు శ్రీకాంత్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నంబర్ ప్లేట్ లేని వాహనాలు నడిపితే కఠిన చర్యలు

ఆసిఫాబాద్, నవంబర్ 25, ప్రభాతవార్త



నంబర్ ప్లేట్ లేని వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆసిఫాబాద్ సీఐ బాలాజీ వరప్రసాద్ మంగళవారం సూచించారు. ఆసిఫాబాద్ పట్టణంలో త్రిబుల్ రైడింగ్,రాష్ డ్రైవింగ్, రాంగ్ రూట్ తో పాటు నంబర్ ప్లేట్ లేని వాహనం నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణంలో ప్రతి రోజు పోలీసుల వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ తనిఖీల్లో భాగంగానే సోమవారం రాత్రి నంబర్ ప్లేట్ లేని బైక్ ను పట్టుకొని సీజ్ చేసి అతనిపై కేసు నమోదు చేశామన్నారు. 2024లో అబ్కారీ శాఖ అధికారులు నిర్వహించిన వేలంపాటలో కొనుక్కున్న బైక్ కు రిజిస్ట్రేషన్ చేయించకపోవడంతో అతని బైక్ ను సీజ్ చేసినట్లు తెలిపారు. నంబర్ ప్లేట్ లేని వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు.



కంటి పరీక్ష చేస్తున్న వైద్యుడు

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

కాగజ్‌నగర్, నవంబర్ 25, ప్రభాతవార్త

కొమురం భీం జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలోని కిమ్స్ మల్టిస్పెషలిటీ ఆసుపత్రిలో, శ్రీ కొత్తపల్లి వెంకట లక్ష్మీ – చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి పరీక్షల శిబిరానికి ప్రజలు విశేష స్పందన చూపారు.శిబిరానికి మొత్తంగా 30 మంది హాజరు కాగా, వారిలో 12 మందికి కంటి శస్త్రచికిత్స అవసరమని వైద్యులు నిర్ధారించారు.ఈ సందర్భంగా డా. కొత్తపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ వైద్య పరీక్షలకు వచ్చిన పెద్దలు, వృద్ధులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి సహకారంతో అవసరమైనవారికి ఉచితంగా శస్త్రచికిత్సలు చేయనున్నట్లు తెలిపారు.అలాగే, ప్రజల సౌకర్యార్థం ప్రతి మంగళవారం ఉచిత కంటి శిబిరం నిర్వహించనున్నట్లు తెలియజేసి, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆప్టమాలజిస్ట్ శ్రీనాథ్, ఐ క్యాంప్ ఇంచార్జ్ గోపి పాల్గొన్నారు.

## మహిళ సంఘ సభ్యులకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

లింగాపూర్, నవంబర్ 25, ప్రభాతవార్త :

మండలంలోలింగాపూర్,పిట్టగూడా ,ఎల్లాపాటర్ ,తదితర గ్రామాలలో మహిళ సంఘ సభ్యులకు ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ చేయడం జరిగింది. సంఘంలో ఉన్న ప్రతి సభ్యురాలికి ఇందిరా మహిళశక్తి చీరలు పంపిణీ చేయడం జరుగుతుంది. సంఘంలో లేనటువంటి సభ్యులను గుర్తించి వారికి కూడా ప్రపోజల్ తయారుచేసి త్వరలో చీరలు అందజేయడం జరుగుతుంది అని అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ సూర్యకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్లు ప్రదీప్. క్లైలాస్ .మీనా .స్వర్ణ.వివోఏ లు, జ్యోతిరామ్ సోనుకుమార్ .హనుమంతరావు. బాలు .రవి తదితరులు పాల్గొన్నారు.



సంఘాల సభ్యులకు మహిళ శక్తి చీరాలు పంపిణీ చేస్తున్న ఐకెపి సిబ్బంది

# నూతన లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలి

* సింగరేణి కార్మిక సంఘాల జేఏసీ నాయకులు * కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై నిరసన వ్యక్తం చేసిన సింగరేణి కార్మికులు
* 4 లేబర్ కోడ్‌ల ప్రతులను దగ్ధం చేసిన జేఏసీ నాయకులు

నస్పూర్, నవంబర్ 25, ప్రభాతవార్త



నూతన 4 లేబర్ కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం తక్షణమే రద్దుచేసి, పాత 29 కార్మిక చట్టాలనే కొనసాగించాలని సింగరేణి కార్మిక సంఘాల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు, వైఖరిని నిరసిస్తూ సింగరేణి కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ ఏరియాలోని అన్ని గనులు, డిపార్ట్మెంట్లలో సింగరేణి ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి లేబర్ కోడ్‌ల ప్రతులను దగ్ధం చేశారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ సింగరేణి కార్మికులు తీవ్ర స్థాయిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల జేఏసీ నాయకులు ముస్కె సమ్మయ్య, ఎస్‌కె బాజీ సైదా, జెట్టి శంకర్ రావు, కేతిరెడ్డి సురేందర్ రెడ్డిలు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం రాక పూర్వం నుంచి అనేక పోరాటాలు, ప్రాణ త్యాగాలు చేసి కార్మికులు సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని మారుస్తూ, కార్మికులకు అందాల్సిన మౌలిక సదుపాయాలు, సౌకర్యాలను కాలరాస్తూ పెట్టుబడిదారులకు అనుకూలంగా 12 గంటల పని విధానాన్ని అమలు చేయడానికి ప్రయత్నిస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ తీరు పట్ల అసహనం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు అనుకూలంగా, కార్మికులను కట్టు బానిసలుగా చేసే విధంగా, ప్రభుత్వరంగ సంస్థలను మూసివేసే దిశగా ఈ చట్టాలను తీసుకురావడం జరిగిందని, దీనివల్ల కార్మికులు అనేక హక్కులు కోల్పోతారని, దేశంలోని సంఘటిత, అసంఘటితరంగా కార్మికులు ఈ 4 లేబర్ కోడ్‌ల వల్ల తీవ్రంగా నష్టపోతారని, కార్మికులు కనీసం సమ్మె చేసే హక్కు కూడా కోల్పోతారని, ప్రధానంగా గ్రాట్యూటీ చట్టం, బోనస్ చట్టం, పేమెంట్ ఆఫ్ వేజెస్, వర్క్‌మెన్ కాంపెన్సేషన్ చట్టం వంటి అనేక హక్కులు కోల్పోతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు కొట్టే కిషన్ రావు, మోత్కూరి కొమురయ్య, రాచర్ల చంద్రమోహన్, ఏనుగు రవీందర్ రెడ్డి, గరిగె స్వామి, నాయకులు బండి రమేష్, పానుగంటి సత్తయ్య, వెంగళ కుమారస్వామి, నాయకులు బాణేష్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



లేబర్ కోడ్‌ల ప్రతులను దగ్ధం చేస్తున్న దృశ్యం

## సర్పంచ్ ఎన్నికలకు బీజేపీ సిద్ధం

**- రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు**

లక్షెట్టిపేట, నవంబర్ 25, ప్రభాతవార్త

స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో మంగళవారం రోజున లక్షెట్టిపేట పట్టణం ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్‌లో లక్షెట్టిపేట, దండేపల్లి, హాజీపూర్ మండలాల నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన ఎన్నికల సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు రాజ్యాంగా బద్ధంగా అమలు కావాల్సిన రిజర్వేషన్లు అమలు చేయకుండా బీసీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోసం చేస్తోందని విమర్శించారు. మంచిర్యాల జిల్లాలో మొత్తం 306 సర్పంచ్ స్థానాలు ఉంటే బీసీలకు కేవలం 23 స్థానాలు అంటే 7.5 శాతం మాత్రమే కేటాయించడం బీసీలను అవమానించడమేనని అన్నారు. బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు అందరు ఏకం అయ్యి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు బీజేపీ పార్టీ సిద్ధంగా ఉందని ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన బీజేపీ పార్టీ అభ్యర్థుల గెలుపు ఖాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, ముత్తె సత్తన్న, నరేష్ జైన్, ఎనగందుల కృష్ణ మూర్తి, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, పబ్బతినేని కమలాకర్ రావు, ఆకుల అశోక్ వర్ధన్, గుండా ప్రభాకర్, గోపతి రాజయ్య, బండెల రవి గౌడ్, గద్దం స్వామి రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేస్తున్న ఎస్సై

## ప్రజా శ్రేయస్సే పోలీసుల ధ్యేయం

**- తిర్యాని ఎస్సై వెంకటేష్**

తిర్యాని, నవంబర్ 25, ప్రభాతవార్త :

ప్రజా శ్రేయస్సే పోలీసుల ధ్యేయమని తిర్యాని ఎస్సై సిహెచ్ వెంకటేష్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని భీంజిగూడ పంచాయతీ పరిధిలోని పంగిడి, కొలాం గూడా గ్రామాల్లోని 65 మంది వృద్ధులకు పోలీసులు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటేష్ మాట్లాడుతూ పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా శాంతిభద్రతలతో పాటు సామాజిక కార్యక్రమాల్లో సైతం పోలీసులు ముందుంటారన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలున్నా తమను సంప్రదించినట్లయితే వాటి పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామన్నారు. పోలీసులు ప్రజల్లో భాగమేనని ప్రజల కోసమే పోలీసులు ఉన్నారన్నారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారి సమాచారాన్ని పోలీసులకు అందించాలన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. ఈ విషయంలో తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు. విద్యతోనే గిరిజనుల అభివృద్ధి ఆధారపడి ఉందని ప్రతి విద్యార్థి బడిలో ఉండే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. గంజాయి లాంటి మత్తుపదార్థాలను సాగు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. మారుమూల అటవీ ప్రాంతమైన తిర్యాని మండలంలో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో వృద్ధులు, పిల్లలు జాగ్రత్తగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుంచే శోధించి సాధించాలి

**ఆసిఫాబాద్, నవంబర్ 25,ప్రభాతవార్త**

విజ్ఞాన శాస్త్రం అనేది ఒక నిరంతర ప్రక్రియని, ఒక రోజుతో పూర్తిగా తెలుసుకోలేమని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని సెయింట్ మేరీ ఉన్నత పాఠశాలలో జిల్లా ఇన్చార్జి డిఈఓ దీపక్ తివారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 53వ జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన, ఇన్ స్పైర్ మనాక్ కు చైర్మన్ హోదాలో ముఖ్యఅతిథిగా హాజరై సివి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి జీవితంలో అపజయం అనేది వస్తుందని, దాని నుండి పాఠాలు నేర్చుకుని చేసిన తప్పులను సరిదిద్దుకొని విజయం వైపు నడవాలన్నారు. సైన్స్ దీనిని ఎప్పుడు నేర్పుతుందని చరిత్రలో ఎంతోమంది శాస్త్రజ్ఞులు తమ ప్రయోగాలలో ఒకేసారి విజయవంతమైన వారు ఎవరు లేరన్నారు. న్యూటన్, ఐన్ స్టీన్ లాంటివాళ్ళు కూడా అనేక ప్రయత్నాలు చేశారని గుర్తు చేశారు. విద్యార్థులు చిన్ననాటి నుండి ప్రశ్నించే తత్వాన్ని అలవాటు చేసుకోవాలని అప్పుడే ఎదుగుదల సాధ్యమవుతుందన్నారు. సైన్స్ ఫెయిర్ నిర్వహణ ఎంతో బాగుందని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవడంతో పాటు ప్రత్యేకంగా బస్సు ద్వారా ఏర్పాటు చేసిన సైన్స్ లాబరేటరీ సందర్శించి కొత్త విషయాలు తెలుసుకోవాలన్నారు. శోధించి సాధించాలి తప్ప సులభంగా వచ్చేదానిని ఎంచుకోవద్దన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలను తిలకించడంతోపాటు విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకుని పలు ప్రశ్నలను సంధించారు.



ప్రదర్శన శాలలో విద్యార్థి ని అడుగుతున్న జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

తెలియని ప్రశ్నలను తెలుసుకోవాలని వారికి సూచించారు. వైజ్ఞానిక ప్రదర్శన సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. జిల్లావ్యాప్తంగా 300 ప్రదర్శనలు రెండు రోజులపాటు కొనసాగనున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రమాదేవి, కో కన్వీనర్ దేవాజి, సమన్వయకర్త మధుకర్, సభ్యులు శ్రీదేవి, రాందాస్, ప్రభాకర్, ఆర్గనైజింగ్ సభ్యులు హనుమంతు, సుభాష్ పాల్గొన్నారు.



కూల్చేసిన అక్రమ ప్రహరీ గోడ

## అక్రమ కట్టడాల కూల్చివేత

**ఆసిఫాబాద్, నవంబర్ 25, ప్రభాతవార్త :**

జిల్లా కేంద్రంలోని పాత అటవీశాఖ చెక్ పోస్ట్ ఎదురుగా గల కాలనీలో అనుమతులు లేకుండా బీడీపీపి భూములలో నిర్మించారంటూ 2 ఇండ్లకు సంబంధించి జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులు బుల్డోజర్ సహాయంతో ప్రహరీలను కూల్చివేశారు. కూల్చివేతలలో టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులు ఆర్డీవో లోకేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ గజానంద్, తాసిల్దార్ రియాజ్ అలీ, టిపిఓ యశ్వంత్ కుమార్ లు పాల్గొనగా స్థానిక సీఐ బాలాజీ వరప్రసాద్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. గతంలో అక్రమ నిర్మాణాలకు సంబంధించి ఇచ్చిన నోటీసులకు స్పందించకపోవడంతో కూల్చివేసినట్లు ఒక అధికారి వెల్లడించారు. ఇదే నెలలో ఇంటి వాస్తు పూర్తి చేసిన తమకు అధికారుల తీరు విస్మయానికి గురి చేసిందని బాధితులు వాపోయారు. అదే రహదారిలో ఉన్న మిగతా నిర్మాణాలను వదిలివేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. జిల్లా కేంద్రంలో మిగతా అక్రమ నిర్మాణాలను కూడా కూల్చివేయాలంటూ ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.



అధ్యక్షుడు అస్లాంబిన్ అబ్దుల్లాను సన్మానిస్తున్న అసోసియేషన్ సభ్యులు

## ఏకగ్రీవంగా అరబ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నిక

**సిర్పూర్ (టి), నవంబర్ 25, ప్రభాతవార్త :**

అరబ్ వెల్ఫేర్ అసోసియేషన్ కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కన్వీనర్ ఫైసల్ బిన్ సులేమాన్ ఆధ్వర్యంలో సిర్పూర్ అరబ్ వెల్ఫేర్ అసోసియేషన్ మండల కమిటీని ఎన్నుకోవడం జరిగినట్లు సులేమాన్ తెలిపారు. ఈ కమిటీలో అధ్యక్షునిగా అస్లాంబిన్ అబ్దుల్లా, ఉపాధ్యక్షుడిగా షేక్ అహ్మద్బిన్ మహమ్మద్, జనరల్ సెక్రెటరీగా షేక్ సయ్యద్బిన్ అబ్దుల్లా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా ఆవద్విన్, ముబారక్,ఉస్మాన్,వసీం, సలీం, సులేమాన్,అంకుష్ ఎన్నుకోవడం జరిగింది.

## పోలీసులను అడ్డుపెట్టి బిసి ఉద్యమాన్ని ఆపలేరు

**- బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ రూపునార్ రమేష్**

**ఆసిఫాబాద్, ప్రభాతవార్త:**



స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ రూపునర్ రమేష్ మండిపడ్డారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమం చేపట్టిన నేపథ్యంలో దిష్టిబొమ్మను దగ్ధం చేయకుండా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో బీసీ సంఘం నాయకులకు, పోలీసులు మధ్య కొంత ఉద్రిక్తత నెలకొంది. ఈ సందర్భంగా బీసీ జేఏసీ చైర్మన్ మాట్లాడుతూ న్యాయపరమైన బీసీ ప్రజా ఉద్యమాన్ని ఎవరు ఆపలేరని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 335 సర్పంచ్ స్థానాలు ఉంటే అందులో కేవలం 20 స్థానాలను మాత్రమే బీసీలకు కేటాయించడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చీకటి ఒప్పంద కారణంగానే బీసీ రిజర్వేషన్ కేటాయించకుండా ఎన్నికలకు వెళ్తున్నారన్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లా కోఆర్డినేటర్ ఆవిడపు ప్రణయ్, బీసీ విద్యార్థి సంగం జిల్లా అధ్యక్షులు లోబడే లాహుకుమార్, బీసీ రైతు అధ్యక్షులు వైరాగడే మారుతీ పటేల్, బీసీ సంగం నాయకులు శెండే నాందేవ్, తరుణ్ తదితరులు ఉన్నారు.



చీరలు పంపిణి చేస్తున్న దృశ్యం

## చింతగూడలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

**కాగజ్‌నగర్ రూరల్, నవంబర్ 25, ప్రభాతవార్త :**

కాగజ్‌నగర్ మండలంలోని చింతగూడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం మహిళ సంఘ సభ్యులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పేరుతో అందిస్తున్న ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ చేశారు. సంఘంలో ఉన్న ప్రతి సభ్యురాలికి ఇందిరా మహిళశక్తి చీరలు పంపిణీ చేయడం జరుగుతుంది. సంఘంలో లేనటువంటి సభ్యులను గుర్తించి వారికి కూడా త్వరలో చీరలు అందజేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కుమ్మరి హరీష్, వీఓ అధ్యక్షురాలు తిరుమల, ఏసీ మెంబర్ స్వరూప, జ్యోతి, వీఓఏ ఆదె తిరుపతి, సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## సెల్‌ఫోన్ పోతే ఫిర్యాదు చేయండి

**- వాంకిడి ఎస్ఐ మహేందర్**

**వాంకిడి, నవంబర్ 21, ప్రభాతవార్త :**



సెల్‌ఫోన్ అందజేస్తున్న ఎస్సై మహేందర్

సెల్‌ఫోన్ పోయినా, చోరీకి గురైన ఆందోళన చెందకుండా వెంటనే ఫిర్యాదు చేయాలని వాంకిడి ఎస్ఐ మహేందర్ అన్నారు. వాంకిడి మండలం సరండి గ్రామానికి చెందిన రోహిత్ యొక్క పోకో ఎస్టు మొబైల్ వాంకిడి మార్కెట్ ఏరియా పోవడంతో వాంకిడి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో సీఈఐఆర్ పోర్టర్ ద్వారా ట్రేస్ చేసి మంగళవారం బాధితుడికి అప్పగించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మహేందర్ మాట్లాడుతూ సెల్‌ఫోన్ పోగొట్టుకున్న, చోరికి గురైన ఫోన్లు త్వరితగతిన పట్టుకోవడానికి సిఇఐఆర్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ మేరకు బాధితుడు రోహిత్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. మొబైల్ ట్రేస్ చేయుటలో ప్రతిభ కనబర్చిన పోలీస్ కానిస్టేబుల్ నయీంను ఎస్ఐ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఉన్నారు.

## కేంద్రం నాలుగు లేబర్ కోడ్‌లను వెనక్కి తీసుకోవాలి

### కైరిగూడ ఓసీపీలో జేఏసీ ఆధ్వర్యంలో కార్మికుల నిరసన

**తాండూర్, నవంబర్ 25, ప్రభాతవార్త :**

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌ల నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని సింగరేణి కార్మిక సంఘాల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కైరిగూడ ఓసీపీలో మంగళవారం జేఏసీ ఆధ్వర్యంలో నాయకులు, కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లూ గా మార్చడం వల్ల కార్మికులకు తీరని అన్యాయం, జరుగుతుందన్నారు. బిజెపి ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో సమ్మె చేస్తామని, అందుకు కార్మికులు సిద్ధంగా ఉండాలని కోరారు. నాలుగు లేబర్ కోడ్లకు సంబంధించిన ప్రతిని నాయకులు దగ్ధం చేశారు. అధికారికి నాయకులు వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు ఎస్.తిరుపతి, బయ్య మొగిలి, మారం శ్రీనివాస్, శేషశైనా రావు, మారని వెంకటేశ్వర్లు, బొంగు వెంకటేష్,ఒరం కిరణ్, భాస్కర చారి,మాసాడి నారాయణ,మాధవ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



అధికారికి వినతిపత్రం ఇస్తున్న జేఏసీ నాయకులు

## నిర్మల్ జిల్లా సమైక్య అధ్యక్షురాలికి సన్మానం

**లక్ష్మణచాంద, నవంబర్ 25, ప్రభాతవార్త:**

మండలంలోని పొట్టపల్లి గ్రామానికి చెందిన గంగామణి ఇటీవల జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలుగా ఎన్నిక కావడంతో మంగళవారం మాజీ మంత్రి ఆల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబిఐ చైర్మన్ రఘునందన్ రెడ్డి, నాయకులు సురేందర్ రెడ్డి, మేకల రాజేందర్ యాదవ్, కంకల రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



నిర్మల్ జిల్లా సమైక్య అధ్యక్షురాలికి సన్మానిస్తున్న మాజీ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

# వడ్డీలేని రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

**- ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్**

**ఆదిలాబాద్, నవంబర్ 25, ప్రభాతవార్త:**



ప్రభుత్వ వడ్డీలేని రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆదిలాబాద్ రూరల్ ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జి) మహిళలకు వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్‌లతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహిళలను వ్యాపారాల వైపు దారితీసి కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు అందిస్తున్నదని తెలిపారు. జిల్లాకు కేటాయించిన 3.03 కోట్లు విలువైన రుణాలకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. రుణాలను వ్యక్తిగత అవసరాల కోసం కాకుండా వ్యాపారం కోసం వినియోగించాలని సంఘాలకు సూచించారు. ఎస్‌హెచ్‌జిలను దత్తత తీసుకుని వ్యాపారాభివృద్ధికి మార్గనిర్దేశం చేస్తానని ఆయన పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ శ్యామలాదేవి మాట్లాడుతూ, కుటుంబం, సమాజం అభివృద్ధి మహిళ ఆర్థిక స్థితిపై ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. ఎస్‌హెచ్‌జి మహిళలు బస్సులు, పెట్రోల్ పంపులు వంటి రంగాల్లో కూడా యజమానులు అయ్యే అవకాశాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. మహిళలు ప్రతి రంగంలో రాణించాలని, పొదుపు అలవాటు పెంపొందించుకోవాలని అదనపు కలెక్టర్ రాజేశ్వర్ సూచించారు.అనంతరం ఎమ్మెల్యే, అధికారులు కలిసి 3.03 కోట్ల విలువైన వడ్డీ లేని రుణాల చెక్కులను మహిళా సంఘాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ రవీందర్, ఎంపీడీవో వంశీ కృష్ణ, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రెజ్లింగ్ పోటీలలో విద్యార్థినికి కాంస్య పథకం

**తాండూర్, నవంబర్ 25, ప్రభాతవార్త :**



మండలంలోని అచ్చులాపూర్ జెడ్.పి.హెచ్.ఎస్.లో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థిని చౌల్ల హర్షిత కాంస్య పథకం సాధించినట్లు వ్యాయామ విద్య ఉపాధ్యాయుడు సాంబమూర్తి తెలిపారు. ఈనెల 22 నుండి 24వ తేదీ వరకు హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలలో హర్షిత ప్రతిభ కనబరిచి కాంస్య పథకం సాధించిందన్నారు. విద్యార్థినిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి, ఏఏపిసి చైర్మన్ చిలుకమ్మ, ఉపాధ్యాయులు అభినందించారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు మెడల్స్ పంపిణీ

**మంచిర్యాల, నవంబర్ 25, ప్రభాతవార్త**

ఈనెల 22 నుండి 24వ తేదీ మహబూబాబాద్ జిల్లాలోని నెల్లికుదూరులో జరిగినటువంటి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో ఫెన్సింగ్ అండర్ 14 ,17 నిర్వహించగా,ఈ పోటీలలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన 48 మంది క్రీడాకారులకు గ్రూప్ అండ్ ఇండివిజల్ పోటీలలో మెడల్ సాధించారు. ఈ సందర్భంగా మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు నివాసంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, మంచిర్యాల జిల్లా ఫెన్సింగ్ అధ్యక్షులు చిట్ల సత్యనారాయణ, క్రీడా సమైక్య కార్యదర్శి ఎండి యాకుబ్, మాజీ కౌన్సిలర్ సదానందం గారు మెడల్స్ ప్రధానోత్సవం చేశారు. అధ్యక్షులు చిట్లా సత్యనారాయణ మాట్లాడుతూ ఆటలు ఆడటం వల్ల మానసిక ఆనందం లభిస్తుందని, మానసిక స్థితిని మెరుగుపరుస్తుందని చదువులో ఏకాగ్రత పెరగడానికి ఉపయోగపడుతుందని ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. క్రీడా సమాఖ్య కార్యదర్శి యాకుబ్ మాట్లాడుతూ జిల్లా క్రీడాకారులు 48 మెడల్స్ సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ సెక్రటరీ ఆవునూరి మహేష్, చెరుకు అనిల్, ఈదునూరి వెంకటేష్, పీడీలు కొట్టే దేవేందర్, వంగా సురేష్, విశాల, పిటిలు రాగుల రాజేందర్, కిషన్, శ్రీనివాస్, క్రీడాకారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



మెడల్స్ పంపిణీ చేస్తున్న నాయకులు



పాలక్యాన్‌లు పంపిణి చేస్తున్న కరీంనగర్ డైరీ ఎంసీసీ మేజేర్

## రైతులకు పాలక్యాన్‌ల పంపిణీ

**మామడ, నవంబర్ 25, ప్రభాతవార్త:**

మండలంలోని దిమ్మదుర్తి గ్రామ పంచాయతీ పరిధిలోని ఎంపీఐ పాల కేంద్రంలో పాల ఉత్పత్తి రైతులకు కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో ఎంసీసీ మేనేజర్ రవీందర్ రావు క్యాన్‌లు, బ్యాగ్‌లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ పశు పోషణపై, కల్యాణలక్ష్మి, పాలనిది, రైతులకు, గేదలకు, ఇన్సూరెన్స్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం అసిస్టెంట్ మేనేజర్ లక్ష్మిపతి సంక్షేమ పథకాల వివరాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రమేష్, సెక్రటరీ నర్సయ్య, అధ్యక్షులు హారిక, పాల రైతులు తదితరులు పాల్గొన్నారు.



సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న లీడ్ బ్యాంక్ మేనేజర్

## బీడీ ఫ్యాక్టరీలో జనసురక్ష అవగాహన

**సారంగాపూర్, నవంబర్ 25, ప్రభాతవార్త:**

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్‌గోపాల్ అన్నారు. మండలంలోని ఆలూరు బీడీ పరిశ్రమలో మంగళవారం జనసురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్ మాట్లాడుతూ కార్మికులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుత కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాల మోసపూరిత పద్ధతులను వివరించారు. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి, అనుమానాస్పద లింకులు, కాల్స్, ఓటిపిలు పంచుకోవద్దని సూచించారు. సైబర్ మోసాల నుంచి రక్షణకు ప్రాథమిక జాగ్రత్తలు తప్పనిసరి అని ఆయన పేర్కొన్నారు.

## వెంకట్రావుపేట్‌లో ఆధార్ స్పెషల్ క్యాంప్

**లక్షెట్టిపేట, నవంబర్ 25 ,ప్రభాతవార్త**

పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 27న వెంకట్రావు పేటలో ఆధార్ స్పెషల్ క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు తపాల శాఖ ఏఎస్పీ రామరావు తెలిపారు. ఆధార్ కార్డులో తప్పొప్పుల సవరణ, ఫోటో అప్డేట్, అడ్రస్ మార్పు, ఫోన్ నెంబర్ లింకు, డేటా ఆఫ్ బర్త్‌లో మార్పులు చేర్పులు తదితర సవరణలు సరిచేసుకోవచ్చున్నారు. సమీప గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి: ఎంపీడీఓ రాధ

**లక్ష్మణచాంద, నవంబర్ 25, ప్రభాతవార్త:**

మహిళలు ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ రాధ అన్నారు. మంగళవారం యాక్సెంచర్, ఈడీఐఐ ఆధ్వర్యంలో పొట్టపెల్లి(కే) గ్రామంలో జ్యూట్ బ్యాగ్స్ తయారీ శిక్షణ కోసం అభ్యర్థుల ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ రాధ మాట్లాడుతూ మహిళలు శిక్షణను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. నెల రోజుల పాటు జరిగే తరగతులకు హాజరై నైపుణ్యం సంపాదిస్తే సూక్ష్మ వ్యాపారులుగా ఎదగవచ్చని తెలిపారు. జ్యూట్ బ్యాగ్స్ తయారీ మంచి జీవనోపాధికి దోహదం చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఏపీఎం నారాయణ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రియాంక, సిసి శ్రీనివాస్, మహిళా సాధికారత మిషన్ సిబ్బంది సవిత, జ్యోతి, మోనిక, శైలజ, వివోఏ మమత, ఈడీఐఐ ప్రాజెక్టు కోఆర్డినేటర్ రవి, మాస్టర్ ట్రైనర్ అలేఖ్య, ప్రాజెక్ట్ ఆఫీసర్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ

**సారంగాపూర్, నవంబర్ 25, ప్రభాతవార్త :**



మండలంలోని అన్ని గ్రామాలలో మంగళవారం ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడం జరిగిందని ఏపీఎం సునంద తెలిపారు. ఈ సందర్భంగా ఏపీఎం సునంద మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిందని, ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని కోటి మంది అర్హులైన మహిళలకు ఉచితంగా చీరలు అందజేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని ముఖ్యమంత్రి అధికారికంగా ప్రారంభించారన్నారు. ప్రస్తుతం గ్రామాలలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సిబ్బంది విగ్నేశ్వర్ రెడ్డి, నాయకులు భూమారెడ్డి, డ్వాక్రా గ్రూప్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**ఉట్నూర్, నవంబర్ 25, ప్రభాతవార్త:**

డీసీసీ నిర్మల్ జిల్లా అధ్యక్షులుగా నియామతులైన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్‌ను ఉట్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు లింగపల్లి చెంద్రయ్య, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ బిరుదుల లాజర్, ఆర్‌టీపీఏ మెంబెర్ దుట రాజేశ్వర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు అచ్చ దేవానందం, పరమేశ్వర్, విజయభాస్కర్, కొత్తపల్లి మహేందర్, కోడి ప్రభాకర్, దర్శని గంగరారాజు, జాదవ్ జగదీష్ తదితరులు ఉన్నారు.



# మారుమూల ప్రజల కోసం పోలీసులు ముందుంటారు

## - మంచిర్యాల డీసీపీ భాస్కర్

**వేమనపల్లి, నవంబర్ 25, ప్రభాతవార్త**

మారుమూల ప్రజల కోసం ఎప్పుడూ పోలీసులు ముందు ఉంటారని మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్ అన్నారు. ఏసీపీ వెంకటేశ్వర్ పర్యవేక్షణలో పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా చెన్నూర్ రూరల్‌లోని నీల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. మంచిర్యాల పవన్ ఆప్టికల్స్, కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో కంటి డాక్టర్ పర్యవేక్షణలో దాదాపు 150 మంది వృద్దులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి 64 మందికి కంటి శస్త్ర చికత్స చేయుటకు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ మారుమూల గ్రామాలలో వైద్య సదుపాయాలు లేని వృద్దుల సహాయార్ధం పోలీసుల ఆధ్వర్యంలో ఉచితంగా నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేసి వారికి శస్త్ర చికత్సలు చేయించి వారికి పోలీసులు అండగా ఉన్నారనే భరోసా కల్పించడమే గాక సమాజ శ్రేయస్సు కొరకు పోలీసులు ఎల్లప్పుడూ తమ వంతు భాద్యతలు నిర్వర్తిస్తూనే ఉంటారని, గతంలో కూడా నీల్వాయి, కోటపల్లి పరిధిలో దాదాపు 150 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్స చేయించడం జరిగిందని తెలియజేసినారు. మారుమూల గ్రామ ప్రజల శ్రేయస్సు కొరకు రామగుండం పోలీసులు ఎప్పుడు చేదోడు వాదోడుగా ముందుంటారని పేర్కొన్నారు. ఒకప్పుడు ఈ ప్రాంతం మావోయిస్టు ప్రభావిత ప్రాంతంగా వుండేదని, ఇప్పుడు ప్రజలు ప్రశాంతమైన జీవనం కొనసాగిస్తున్నారని అందుకు ప్రజలతో పోలీసుల సత్సంభంధాలె అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. అనంతరం 150 మంది వృద్దులకు దుప్పట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ రూరల్ సీఐ బన్సీలాల్, నీల్వాయి, కోటపల్లి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



కంటి పరీక్షలు నిర్వహణ పరిశీలిస్తున్న డీసీపీ, ఏసిఎ

# అతివేగంతో ఒక నిండు ప్రాణం బలి

**లక్ష్మణచాంద, నవంబర్ 25, ప్రభాతవార్త:**

మండలంలోని కనకాపూర్ గ్రామంలో నిర్మల్ నుండి ద్విచక్ర వాహనంపై వస్తున్న వాహనాన్ని మామడ నుండి వస్తున్న బులోరో వాహనం ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. లక్ష్మణచందా ఎస్సై శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం ఉదయం 6 గంటల సమయంలో పోట్టపల్లి(కే) గ్రామానికి చెందిన చించోలి సాయన్న(69) ఉదయం కనకాపూర్ ఎక్స్ రోడ్ వద్ద లక్ష్మణ్ చందా రోడ్డు వైపు మలువగా అదే సమయంలో మామడ నుండి నిర్మల్ వైపు వస్తున్న బొలెరో వాహనం యొక్క డ్రైవర్ తన వాహనాన్ని అతివేగంగా అజాగ్రత్తగా నిరక్ష్యంగా నడుపుతూ పక్క నుండి వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొనగా చించోలి సాయన్నకు రెండు కాళ్ళ మీద తల, చాతి పైన తీవ్రమైన గాయలు తలగడం వలన వెంటనే చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి నిర్మల్‌కు తరలించగా మార్గమధ్యంలో చనిపోయాడని తెలిపారు. మృతుని భార్య చించోలి బుచ్చవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



# పత్తి కొనుగోలు పరిశీలించిన మార్కెట్ అధికారి

**సారంగాపూర్, నవంబర్ 25, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని వివిధ గ్రామాల నుంచి జిన్నింగ్ మిల్కు తీసుకు వస్తున్న పత్తి లారీలను మార్కెట్ సీఈవో నేనావత్ దుందా మంగళవారం పరిశీలించారు. మండల కేంద్రంలోని కేదర్‌శేట్ జిన్నింగ్ మిల్లులో పత్తి కొనుగోలు జరుగుతుందని, పత్తిని పరిశీలించి తేమ శాతాన్ని చూడడం జరిగిందని తెలిపారు. రైతులకు పలు సూచనలు చేశారు. ఇంటిదగ్గర పత్తిని సరిగా ఆరబెట్టుకొని మార్కెట్కు తీసుకురావాలని, ఇక్కడకు వచ్చి ఇబ్బందులకు గురికాకూడదని తెలిపారు. మేలు రకమైన ధరను పొందాలని సూచించారు.

# తుకారాం వర్ధంతిని విజయవంతం చేయాలి

**ఉట్నూర్, నవంబర్ 25, ప్రభాతవార్త:**

దివంగత ఐఏఎస్ అధికారి మడవి తుకారాం 27వ వర్ధంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయలని మడవి తుకారాం యూత్ సభ్యులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రెస్ భవన్ వద్ద మడవి తుకారాం వర్ధంతి కార్యక్రమానికి సంబందించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా లక్షట్ పేట రాయల్ సెంటర్ సార్ మెడి సలాం శ్యామ్ రావు మాట్లాడుతూ ఈ నెల 29న లక్షెట్టిపేట తుకారం ఎక్స్ రోడ్డు వద్ద మడవి తుకారం యూత్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న తుకారం వర్ధంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. గురువారం నుంచి లక్షెటిపేట గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి బహుమతి రూ.10,001, రెండవ బహుమతి రూ.7,001, మూడవ బహుమతి రూ.3,001, బెస్ట్ ప్లేయర్ కు రూ.1,001 బహుమతులు ఇవ్వడం జరుగుతుందని, ఆసక్తి ఉన్న క్రీడాకారులు రూ.300 చెల్లించి తమ పేర్లు ఎంట్రీ చేయించుకోవాలని అన్నారు. వివరాల కోసం ఫిజికల్ డైరెక్టర్ కొట్నాక్ జలపతి 8500448825లో సంప్రదించాలన్నారు. వర్ధంతి కార్యక్రమానికి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, జిసిసి చైర్మన్ కొట్నాక్ తిరుపతి, జిల్లా కలెక్టర్ రాజార్షి షా, ఎస్ పి అఖిల్ మహాజన్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్, అదనపు ఎస్పి కాజల్ సింగ్ తదితరులు హాజరు కానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరీ అర్క శ్యామ్ రావు, గౌరవ అధ్యక్షులు ఆత్రం మారుతి, మహాజన్ తొడసం జనార్ధన్, సెడ్ మాకి భగవంతురావు, అర్క ఉమేష్, పరచాకి ఆనంద్ రావు, మెస్రం రాజు, కే.రఘు తదితరులు పాల్గొన్నారు.



తుకారాం వర్ధంతి కరపత్రాలు విడుదల చేస్తున్న ఆదివాసులు



నూతన డిసిసి అధ్యక్షున్ని శాలువాతో సత్కరిస్తున్న ఎంపీ

# ఎంపీని కలిసిన నూతన డిసిసి అధ్యక్షుడు రఘునాథ్‌రెడ్డి

**మంచిర్యాల, నవంబర్ 25, ప్రభాతవార్త**

మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా ఇటీవల నియమితులైన రఘునాథ్ రెడ్డి తన నియామకానంతరం పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణని మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణతో మాట్లాడుతూపార్టీ బలోపేతం, బూత్ స్థాయి నిర్మాణం, రాబోయే స్థానిక ఎన్నికల వ్యూహాలపై ఇద్దరూ పరస్పరం చర్చించుకున్నారు. మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ కుటుంబాన్ని మరింతగా బలోపేతం చేయడంలో పూర్తిస్థాయి కృషి చేస్తానని రఘునాథ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కొత్త బాధ్యతలపై శుభాకాంక్షలు తెలుపుతూ ఎంపీ వంశీకృష్ణ , ప్రజల సమస్యలు, యువతకు అవకాశాలు, బలమైన కాంగ్రెస్ వ్యవస్థ నిర్మాణంలో కృషి చేయాలని ఎంపీ సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# శెట్‌పల్లి, నర్సింగాపూర్ గ్రామాలను సందర్శించిన మండల పంచాయతీ అధికారి

**జైపూర్, నవంబర్ 25, ప్రభాతవార్త**

మంగళవారం మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపు రావు నర్సింగాపూర్, శెట్‌పెల్లి గ్రామ పంచాయతీలను సందర్శించారు. గ్రామంలో వీధి దీపాల సమస్య లేకుండా చూడాలన్నారు. ఈ నెల 30లోగా ఇంటి పన్నులు వంద శాతం వసూలు చేయాలని, ట్రేడ్ లైసెన్స్ పన్నులు వసూలు చేయాలని లేనియెడల క్రమశిక్షణ చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. రికార్డులు ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.అదేవిధంగా రోజువారి పారిశుధ్య కార్యక్రమాలు, తడి చెత్త పొడి చెత్త సేకరణ, క్రమం తప్పకుండా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు ప్రశాంత్, ప్రతిభారాణి గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్ద బండ నుంచి ఆరెగూడ వరకు బీటీ రోడ్డుకు భూమి పూజ

**సిర్పూర్ (టి), నవంబర్ 25, ప్రభాతవార్త :**

మండలంలోని పెద్ద బండ గ్రామం నుండి ఆరెగూడ వరకు బీటి రోడ్డు సాంక్షన్ చేయించిన శాసన సభ్యులు పాల్వాయి హరీష్ బాబు గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం రోజున ఎమ్మెల్యే హరీష్ బాబు ఆదేశానుసారం బిజెపి మండల అధ్యక్షురాలు లావణ్య భూమి పూజ చేసి పనులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు మహేష్ యాదవ్ నేరెళ్ల అశోక్ నులిగొండ మహేష్ దుర్గం ప్రశాంత్ బండ రవి భీమావు కిషన్ లక్ష్మయ్య మల్లేష్ ప్రవీణ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




భూమి పూజ చేస్తున్న బిజెపి మండల అధ్యక్షురాలు లావణ్య

# విద్యార్థులకు మెను ప్రకారం భోజనం పెట్టాలి

**ఉట్నూర్, నవంబర్ 25, ప్రభాతవార్త:**

విద్యార్థులకు మెను ప్రకారం భోజనాలు పెట్టాలని ఐటీడీఏ పిఓ యువరాజ్ మర్మాట్ అన్నారు. మంగళవారం మండలంలోని ఆశ్రమ పాఠశాల ఎందాను సందర్శించి, తరగతి గదిలో విద్యార్థులకు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు శాతాని పరిశీలించారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉన్నారు.



విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకుంటున్న పిఓ యువరాజ్ మర్మాట్